




తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460





# జీవకోటి మనుగడకు మొక్కలే ఆధారం

-ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలి...

-స్వచ్ఛందనం పచ్చదనం కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగించి ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలి.

-నర్సంపేట మండల లాక్నేపల్లి జడ్.పి.హెచ్.ఎస్ లో మొక్కలు నాటిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద..

తరంగాలు/వరంగల్ జిల్లా బ్యూరో:జీవకోటి మునుగడకు మొక్కలే ఆధారమని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య





శారద అన్నారు.స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నర్సంపేట మండలంలోని లక్నపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రాంగణంలో

2

## చైన్ స్నాచింగ్ లకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర ముఠా అరెస్ట్



తరంగాలు /హన్మకొండ: నగరంలో చైన్ స్నాచింగ్ కు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర ముఠాను పోలీసులు చాకచక్యంగా వలపన్ని పట్టుకున్నారు.శుక్రవారం మట్టేవాడ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా కేసు పూర్వపరాలు తెలుపుతూ నగరంలోని కొత్త వాడ ఏరియాలో నిందితులు సంచరిస్తూ ఒక మహిళ తన కూతురు కలిసి మడేల్ అయ్యా గుడి నుండి ఎంజీఎం వెళ్తున్న తరుణంలో ఆ ప్రాంతంలో వీధిలైట్లు సరిగా లేకపోవడంతో చీకటిగా ఉన్నదని అదును చూసి మహిళ మెడలో నుండి రెండు తులాల గొలుసు లాక్కుని ద్విచక్ర వాహనంపై

2

## మొక్కలతోనే పర్యావరణ పరిరక్షణ

మేయర్ గుండు సుధారాణి,ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



వరంగల్ జిల్లా బ్యూరో తరంగాలు: పర్యావరణ పరిరక్షణ వాతావరణ కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరూ మొక్కలను విరివిగా నాటాలని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి లు అన్నారు.స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వరంగల్ మహా నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో వన మహోత్సవంలో జి డబ్ల్యూ ఎం సి

2

## ప్రతి ఇంటి పై జాతీయ జెండా ఎగురవేద్దాం



2

హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ రెడ్డి

## స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి



-జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద..

2

## మొక్కలను నాటి పర్యావరణాన్ని రక్షించుకుందాం

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



తరంగాలు ప్రతినిధి/హన్మకొండ: మొక్కలను నాటి పర్యావరణాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై వుందని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు.శుక్రవారం వరంగల్ పోలీస్ కమిషనర్ కార్యాలయములో ఆర్మ్డ్ రిజర్వ్ విభాగం పోలీసుల ఆధ్వర్యంలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిధిగా హాజరై పోలీస్ పరేడ్ మైదానం పరిసరాల్లో తొలి

2

# జీవకోటి మునుగడకు మొక్కలే ఆధారం

**(మొదటి తరువాయి)** వనమహోత్సవంలో ఉపాధ్యాయులు అధికారులు విద్యార్థులతో కలిసి కలెక్టర్ మొక్కలు నాటారు.పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలన్నారు. విద్యార్థి జన్మదినం సందర్భంగా మొక్కను విద్యార్థిచే నాటించి, నాటిన మొక్కలను బాధ్యతతో సంరక్షించాలన్నారు.ఈ సందర్భంగా స్వచ్ఛతనం పచ్చదనంపై నిర్వహించిన వ్యాసరచన, వకృత్వ పోటీలలో విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ సందర్భంగా గ్రామస్తులతో గత ఐదు రోజులుగా పచ్చదనం స్వచ్ఛతను కార్యక్రమంలో చేసిన స్వచ్ఛత పనుల గురించి కలెక్టర్ ముచ్చటించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛందనం పచ్చదనం కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగించి తమ గృహాలను పరిసరాలను గ్రామాలను నీరు నిల్వ ఉండకుండా, పిచ్చి మొక్కలు పెరగకుండా శుభ్రంగా ఉంచుకొని ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలన్నారు.జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో



భారతరత్న, మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు విగ్రహానికి పూలమాలలు వేసి కలెక్టర్ నివాళులర్పించారు.అనంతరం లక్నేపల్లి గ్రామపంచాయతీ లో గల అంగన్వాడి కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. అంగన్వాడి సెంటర్లో విద్యార్థుల సంఖ్య పెంచాలని నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి జిల్లా బీసీ సంక్షేమ అధికారి భాగ్యలక్ష్మి,డిఆర్డిఓ కౌసల్యాదేవి,జిల్లా పరిషత్ సీఈఓ రామిరెడ్డి, ప్రధాన ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు గ్రామస్తులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలను నాటి పర్యావరణాన్ని రక్షించుకుందాం



**(మొదటి తరువాయి)** మొక్కను నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా గ్రామాలలో పరిశుభ్రత, పచ్చదనం పెంపొందించేందుకు ఐదు రోజుల పాటు స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులతో పాటు ప్రజలు భాగస్వాములు కావాలని ప్రతి ఒక్కరు తాము నివాసం వుంటున్నా ప్రాంతంతో పాటు తాము పని చేసే పనిచేసే ప్రదేశాల్లో కూడా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు పర్యావరణ పరిరక్షణ కోసం ముమ్మరంగా మొక్కలను నాటలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీలు సంజీవ్, సురేష్ కుమార్, ఏసీపీలు అనంతయ్య, విజయ్ కుమార్,ఆర్. ఐ లు స్పర్జన్ రాజ్, శ్రీనివాస్, శ్రీధర్, చంద్రశేఖర్, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు శోభన్ తో పాటు

# మొక్కలతోనే పర్యావరణ పరిరక్షణ

**(మొదటి తరువాయి)** పరిధిలోని 15వ డివిజన్ రెడ్డిపాలెం రుద్రమదేవి కూడలి వద్ద సెంట్రల్ మీడియాలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జి డబ్ల్యూ ఎం సి కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే, జిల్లా అటవీ శాఖ అధికారి అనూజ్ అగర్వాల్, ప్రజా ప్రతినిధులు, ప్రజలు మహిళలు విద్యార్థులతో కలిసి మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి లు సామూహిక మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొనిపెద్ద ఎత్తున మొక్కలు నాటారు.ఈ సందర్భంగా



వారు మాట్లాడుతూ మొక్కలతోనే మానవ మనుగడ సాధ్యమవుతుందన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించే బాధ్యత తీసుకొని భవిష్యత్ తరాలకు మంచి వాతావరణాన్ని అందించాలన్నారు.వాతావరణసమతుల్యాన్ని కాపాడేందుకు విరివిగా చెట్లను పెంచాలని అన్నారు.వరంగల్ మహా నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో గ్రేటర్ వరంగల్ పరిధిలో 11 లక్షల మొక్కలు నాటేలా కార్యాచరణ రూపొందించి అమలు చేస్తున్నామని, ఈరోజు ఆరు ప్రదేశాలలో సామూహికంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టిన్నట్లు తెలిపారు. మొక్కలు నాటే కార్యక్రమం తో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని నిరంతర ప్రక్రియగా అలవాటు చేసుకుని ఇండ్లను పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని దోమల నివారణతో పాటుగా

## –జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ...

మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణ కూడా తప్పనిసరిగా కోవాలన్నారు. మొక్కలు కాపాడే బాధ్యత కేవలం అధికారులదే కాదని ప్రతి ఒక్కరూ తప్పనిసరి విధులలో మొక్కలు కాపాడడం కూడా ఒక భాగమని పేర్కొన్నారు. ఎక్కువ మొక్కలు ఉన్నచోట సమృద్ధిగా వర్షాపాత నమోదు అవుతుందని, వ్యవసాయానికి అనుకూలంగా ఉంటుందని, అన్నారు. వాతావరణం ఆహ్లాదకరంగా ఉండటానికి ప్రధాన కారణం పచ్చదనమే అని, దానితోపాటు నివసించే ప్రదేశాలు పరిశుభ్రంగా ఉంచుకుంటే ప్రజలు ఎలాంటి అనారోగ్యాలకు గురికారని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మనోహర్, బల్దియా హార్టికల్చర్ ఆఫీసర్ రమేష్, సీఎం హెచ్ ఓ డాక్టర్ రాజేష్, సిటీ ప్లానర్ శైలజా, అదనపు కమిషనర్ కృష్ణారెడ్డి, జిల్లా విద్య శాఖ అధికారి వాసంతి, స్థానిక ప్రజా ప్రతినిధులు, మెప్మా సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు, ప్రజలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి

**వరంగల్ జిల్లా బ్యూరో తరంగాలు:**స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పండుగ వాతావరణంలో నిర్వహించేందుకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు.శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణకు చేయాల్సిన ఏర్పాట్లపై జాయింట్ కలెక్టర్ సంధ్యారాణితో కలిసి అన్ని శాఖల జిల్లా అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 15వ తేదీన ఉదయం ఖిలా వరంగల్లోని ఖుష్ మహల్ మైదానంలో నిర్వహించే వేడుకల్లో జండా వందన కార్యక్రమాన్ని అవసరమైన అన్ని ఏర్పాట్లు, వేదికను అలంకరించాలని ఆదేశించారు. కార్యక్రమానికి హాజరయ్యే ప్రజా ప్రతినిధులు స్వాతంత్ర సమరయోధుల కుటుంబాలకు ఇతర అతిధులకు వేడుకలకు ప్రత్యేకంగాఆహ్వానించాలన్నారు.తాగునీటి సౌకర్యం, మొబైల్ టాయిలెట్ లో రైన్ ప్రూఫ్ టెంట్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలకు సంబంధించిన సాధించిన ప్రగతిని చాటి చెప్పాలా ఎగ్జిబిషన్ స్టాళ్లను ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.సాంస్కృతిక కార్యక్రమాలు కన్నుల పండుగగా జరిగేలా సిద్ధం చేయాలని విద్యాశాఖ అధికారి ను ఆదేశించారు.అంబులెన్స్ అగ్నిమాపక వాహనం అందుబాటులో ఉంచాలని అన్నారు.ఆయా శాఖలలో విశిష్ట సేవలు అందించిన ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందించేందుకు ప్రతిపాదనలు గడువులోగా అందించాలన్నారు.ఈ సమావేశంలో డిఆర్డిఓ కౌసల్యాదేవి, జెడ్పి,సిఈఓ రామిరెడ్డి,డిఎంహెచ్ఓ వెంకటరమణ అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటి పై జాతీయ జెండా ఎగురవేద్దాం

**హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ రెడ్డి**

**(మొదటి తరువాయి)** హన్మకొండ :తరంగాలు ప్రతినిధి :ప్రధాని నరేంద్ర మోదీ జూలై 2024లో "మన్ కీ బాత్" 112వ ఎడిషన్‌లో, "హర్ ఘర్ తిరంగ" కార్యక్రమాన్ని జాతీయ పండుగగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు.ఇందులో భాగంగా 2022 నుండి, భారతీయ జనతా పార్టీ "హర్ ఘర్ తిరంగ" ప్రచారాన్ని దేశ ప్రజలతో కలిసి ఎంతో ఉత్సాహంతో జరుపుకుంటుంది అని రావు పద్మ రెడ్డి గుర్తుచేశారు. బీజేపీ ఆధ్వర్యంలో ఈ నెల 11 నుంచి 15వ తేదీ వరకు తలపెట్టిన హర్ ఘర్ తిరంగా అభియాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ రెడ్డి ప్రజలకు, పార్టీ నాయకులలకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.శుక్రవారం సన్నాహక సమావేశాన్ని జిల్లా బీజేపీ కార్యాలయంలో రావు పద్మ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా రావు పద్మ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 11 నుంచి 14వరకు తిరంగా యాత్ర చేపట్టాలన్నారు. 13 నుంచి 15 వరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమం నిర్వహించాలన్నారు. ఆగస్టు 12 నుంచి 14వరకు మహనీయుల విగ్రహాలు, స్మారక చిహ్నాల చుట్టూ పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఆగస్టు 14న విభజన గాయాల స్మారక దినం జరపాలని, ఆగస్టు 13 నుంచి 15వరకు అమరవీరుల స్మారక చిహ్నాల వద్ద పుష్పాంజలి ఘటించాలని వివరించారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు కొలను సంతోష్ నియోజకవర్గ కన్వీనర్లు కందగట్ల సత్యనారాయణ, ముత్తిరెడ్డి కేశవరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# చైన్ స్నాచింగ్ లకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర ముఠా అరెస్ట్

**(మొదటి తరువాయి)**

ఆ మహిళ వెంటనే స్థానిక మట్టవాడ పోలీస్ స్థానాల్లో ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.దర్యాప్తులో భాగంగా స్టేషన్ ఇన్స్పెక్టర్ గోపి సబ్ ఇన్స్పెక్టర్ విట్టల్ ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి సాంకేతిక పరిజ్ఞానంతో స్థానిక సమాచారంతో చాకచక్యంగా వ్యవహరించి శనివారం ములుగు క్రాస్ రోడ్ వద్ద నిందితులను అదుపులోకి తీసుకున్నారు.వారి నుండి స్నాచింగ్ చేసిన రెండు తులాల బంగారు పుస్తెలతాడు స్వాదీనం చేసుకున్నారు దాని విలువ సుమారుగా లక్ష యాభై వేలు విలువ ఉంటుందని తెలిపారు. నిందితులను అదుపులోని కి తీసుకొని విచారించగా ముద్దాయిలు గొల్ల అనిల్, మహమ్మద్ బాసిత్, మహమ్మద్ ఫారూఖ్ ఖాన్, మొహమ్మద్ షోయబ్ ఖాన్ గా గుర్తించారు వీరందరూ భూపాలపల్లి ప్రాంతం కు చెందిన వారిగా పోలీసులు వివరాలు వెల్లడించారు వీరు గతంలో అనేక పోలీస్ స్థానాల్లో గంజాయి కేసులో నిందితులుగా ఉన్నట్టు ఆ కేసులలో నుండి విముక్తి పొందడానికి ఈ దొంగతనాలకు పాల్పడుతున్నట్లుపోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా మాట్లాడుతూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తమ పిల్లల నడవడికను ఎప్పటికప్పుడు గమనించుకుంటూ ఉండాలని ఈ నేరంలో జలసాలకు అలవాటు పడి మత్తుకు బానిసైన యుక్త వయసు యువకులు కావడంతో పోలీసులు ఆందోళన వ్యక్తం చేశారు. సమాజంలో నేరాలు చేసి తప్పించుకోవడం ఎవరివల్ల కాదని నేర ప్రవృత్తికి దూరంగా ఉండి సత్ప్రవర్తనతో మెలగాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ ప్రత్యేకమైన దర్యాప్తు చేసి చాకచక్యంగా నిందితులను అదుపులో తీసుకున్నందుకు గాను పోలీస్ శాఖ నుండి ఈ దర్యాప్తులో పాల్గొన్నా సిబ్బందికి శాఖ తరపు నుండి రివార్డులు అందజేస్తున్నామని సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా తెలిపారు. ఈ సమావేశంలో ఏసిపి నందిరాం నాయక్, ఇన్స్పెక్టర్ గోపి, సబ్ ఇన్స్పెక్టర్ విట్టల్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ అబ్బయ్య, సిసిఎస్ సబ్ ఇన్స్పెక్టర్ నరేష్,ఇన్స్పెక్టర్ భూపాలపల్లి అండ్ టీం,కానిస్టేబుళ్లు కాంతు,విజయ్, రాజేందంమధుసూదన్, ప్రసాద్,సిబ్బందికి అభినందనలు

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన తిరుపతి రెడ్డి



**తరంగాలు/పాలకుర్తి:** పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు హనుమాన్ల యశస్విని రెడ్డి ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ల ఆదేశానుసారం పాలకుర్తి మండలం తిరుమలగిరి గ్రామానికి చెందిన బక్క సోమలింగం ఇటీవల అనారోగ్యానికి గురై మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించిన పాలకుర్తి నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు హనుమాన్ల తిరుపతిరెడ్డి వారి కుటుంబాన్ని భవిష్యత్తులో అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు.పరామర్శించిన వారిలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాకపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గిరగాని కుమార్ గౌడ్,మెరుగు మల్లేశం గౌడ్,చిలువేరి కృష్ణమూర్తి, మాజీ సర్పంచ్ బక్క పుల్లయ్య పాల్గొన్నారు.

## ఘనంగా నాగుల పంచమి



**జనగామ /తరంగాలు ప్రతినిధి:** జఫర్గడ్ :మండల కేంద్రంలోని కునూర్ గ్రామంలోని నాగుల పంచమి సందర్భంగా నాగేంద్ర స్వామి ఆలయంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. హిందూమతంలో ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలోని శుక్లపక్షంలోని ఐదవ రోజున నాగ పంచమి పండుగను ఉత్సాహంగా జరుపుకుంటారు.నాగదేవతలకు పూజ చేసి అభిషేకం చేయడం వల్ల జీవితంలో కష్టాలు తొలగిపోయి ఆధ్యాత్మిక శక్తి మీలో పుడుతుందని నమ్మకం నాగదేవత ఆశీస్సులతో ఆనందం శ్రేయస్సు అనుగ్రహం పొందుతారు.ఈ కార్యక్రమంలో ప్రధాన దాతలు నరసింహుల లక్ష్మి శ్రీనివాస్,ఉపేందర్ ప్రధాన అర్చకులు సదాశివ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## నిరంతర విద్యుత్ సరఫరా కొరకే పొలంబాట

### ఎన్పిడిసిఎల్ డిఈ హుస్సేన్ నాయక్




**జనగామ/తరంగాలు ప్రతినిధి:** జఫర్గడ్ :తిమ్మంపేట విద్యుత్ సౌంస్థ నిర్వహిస్తున్న పొలంబాట కార్యక్రమంలో భాగంగా డిఈ ఆపరేషన్ ఘనపూర్ టిజిఎన్పిడిసిఎల్ మాలోత్ హుస్సేన్ నాయక్ జాఫర్గడ్ మండలంలోని తిమ్మంపేట గ్రామంలోని వ్యవసాయ పొలాల్లో పర్యటించి విద్యుత్ సమస్యలు రైతులను అడిగి తెలుసుకున్నారు ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నిరంతరాయ విద్యుత్ సరఫరా ఇవ్వాలనే ఉద్దేశంతో పొలం బాట కార్యక్రమం చేపట్టామని వ్యవసాయ క్షేత్రాల వద్ద ఎలాంటి సమస్య ఉన్నా నివారిస్తామన్నారు ముఖ్యంగా విద్యుత్ నియంత్రికలు తక్కువ ఎత్తులో ఉండి ప్రమాదకరంగా ఉన్నదగ్గర గద్దె ఎత్తు పెంచేందుకు మరియు వదులుగా ఉన్న విద్యుత్ లైన్లను సరిచేయడానికి అలాగే వరిగిపోయి ఉన్న లైన్ స్థంబాలు సరి చేయడానికి త్వరలో పనులు మొదలు పెట్టడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎడిఈ ఘనపూర్ వంశీ కృష్ణ,ఏఈ కే.విశ్వ సాహితీ,సబ్ ఇంజనీర్ పి.రాంబాబు,లైన్మెన్ కుమార స్వామి,జెఎల్ఎం శ్రీను,అనిల్ కట్టర్ ఉపేందర్, సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాలలో వన మహోత్సవం






### యాంటీ ర్యాగింగ్,డ్రగ్స్,గంజాయి సైబర్ క్రైమ్‌పై అవగాహనా కల్పించిన డిసిపి రాజమహేంద్ర

**జనగామ జిల్లా తరంగాలు ప్రతినిధి:** జఫర్గడ్ :మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో నందు వన మహోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని స్థానిక అధికారులు ఎంపీడీవో సుమన్ స్థానిక ఎస్సై బానోతు రామ్ చరణ్ ఫారెస్ట్ అధికారి రాజీయా బేగం , ఆశా కార్యకర్తలు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో జఫర్గల్ మోడల్ స్కూల్ నందు ఆదివాసి దినోత్సవం నిర్వహించడం బాగుందన్నారు ప్రిన్సిపాల్ డి.శ్రీకాంత్ ఆదివాసి దినోత్సవం తదనంతరం మధ్యాహ్న భోజన విరామం తర్వాత కాల్చరల్ ,లిట్రరీ కోఆర్డినేటర్ డాక్టర్ మహేందర్ ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవ నిర్వహించారు. కోయ, గుండు ,సవర ,గిరిజన, సాంప్రదాయ దుస్తులు ధరించి విద్యార్థిని విద్యార్థులు నృత్యాలు చేశారు. 10వ తరగతి విద్యార్థి హర్షిత్ ఉపన్యాసం, విద్యార్థులకు స్ఫూర్తిని కలిగించింది.అలాగే యాంటీ ర్యాగింగ్,డ్రగ్స్ ,సైబర్ క్రైమ్ పైన అవగాహన కార్యక్రమం తదనంతరం యాంటీ ర్యాగింగ్ డ్రగ్స్ సైబర్ క్రైమ్ పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి వెస్ట్ జోన్ డిసిపి రాజమహేంద్ర నాయక్ తో పాటు ఎసిపి నరసయ్య ,ఎస్సై బానోతు రామ్ చరణ్ ప్రిన్సిపల్ డి శ్రీకాంత్ డాక్టర్ జానీ నాయక్,గణేష్, కిరణ్, నరేష్,కుమార్, రాజు, శ్రీనాథ్, నాగలక్ష్మి,మమత,పావని, జ్యోత్స్న విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# టీచర్స్ సమస్యల పరిష్కారానికి ఎస్టీయూ అలుపెరగని పోరాటాలు

**తరంగాలు/తొర్రూర్:**

తొర్రూరు ఉపాధ్యాయులన్యాయమైన సమస్యల పరిష్కారానికి ఎస్టీయూటీఎస్ అలుపెరుగని పోరాటాలు చేస్తుందని ఆ సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు కొరవి సుధాకరా చారి అన్నారు. శుక్రవారం తొర్రూరు పట్టణ కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో ఇటీవల బదిలీలు, ప్రమో షన్లు పొందిన ఉపాధ్యాయులను శాలువాలు కప్పి ఘనంగా సన్మాచా రు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సుధాకరాచారి మాట్లాడుతూ ఉద్యోగులకు 317 జీవో తో తలెత్తిన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని డిమాండ్ చేశారు. సిపిఎస్ లో రద్దు చేసి ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. ఉపాధ్యాయులకు రావలసిన పెండింగ్ బకాయిలు, డిఏలు ప్రభుత్వం నేటికీ విడుదల చేయకపోవడం బాధాకరం అన్నారు. 2022 జూలై నుంచి




రావలసిన నాలుగు విడతల 14.56 శాతం డి ఏ లను ప్రభుత్వం మంజూరు చేయాల్సి ఉందన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల వేతన,ఇతర సప్లమెంటరీ బిల్లులు ఈ -కుబేరిలో చాలా కాలం నుంచి పెండింగ్ లో ఉన్నాయని, ఉద్యోగుల జిపిఎఫ్ బిల్లులు సైతం పెండింగ్‌లో పెట్టడం వల్ల ఉపాధ్యాయు లకు సకాలంలో డబ్బులు అందక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఉపాధ్యాయుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు ఎస్టియు దశలవారీగా పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ఇటీవల ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుధ్య నిర్వహణకు ప్రభుత్వం స్కావెంజర్లను నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యాకుబ్ రెడ్డి, ఉపాధ్యక్షుడు చంద్రప్రకాష్, డి. చంద్రమౌళి, శ్రీనివాస్, రమేష్, గుంటుక శ్రీనువాస్, హరికృష్ణ చారి, ఎస్టియు ప్రతినిధులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు బెల్టులు,ఐడి కార్డులు పంపిణీ

### మట్టెవాడ గవర్నమెంట్ హై స్కూల్ విద్యార్థులకు 20వేలు ఆర్థిక సహాయం

**మట్టెవాడ ఇన్స్పెక్టర్ గోపి**

**తరంగాలు/వరంగల్ ప్రతినిధి :** మట్టెవాడ గవర్నమెంట్ హై స్కూల్లో విద్యార్థిని విద్యార్థులకు మట్టెవాడ ఇన్స్పెక్టర్ తుమ్మ గోపి 20వేల రూపాయల విలువైన బెల్టులు మరియు ఐడి కార్డులు మంజూరు చేయగా వాటిని మట్టెవాడ సబ్ ఇన్స్పెక్టర్ ఎస్ విటల్ మరియు హెడ్మాస్టర్ ఆధ్వర్యంలో పిల్లలకి ప్రధానం చేయడం





జరిగింది.అంతే కాకుండా చమక్ ఫౌండేషన్ మహ్మద్ అజాం,కొలిపాక వైష్ణవి,కొలిపాక మమతా ఆధ్వర్యంలో విద్యార్థులు విద్యార్థులకు నోట్ బుక్స్ ప్రధానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా హెడ్మాస్టర్ మాట్లాడు తూదాతలు ఇంకా ముందుకు వచ్చి ఈ స్కూలు ఆదర్శ పాఠశాలగా తయారు చేయడానికి ముందుకు రావాలని కోరడం జరిగింది. అలాగే బెల్టులు ఐడి కార్డులను ప్రధానం చేసిన మటువాడ ఇన్స్పెక్టర్ టీ గోపి మరియు తమ ఫౌండేషన్ వారిని అభినందించడం జరిగింది. తర్వాత స్వచ్ఛధనం-పచ్చదనంలో భాగంగా మటు మట్టెవాడ హైస్కూల్ పరిసర ప్రాంతాల్లో మొక్కలు నాటడం జరిగింది.

# నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలి

## స్వచ్ఛతనం-పచ్చదనం కార్యక్రమంలో ఏడి సురేష్

**తరంగాలుప్రతినిధి/వరంగల్ :** మొక్కను నాటిన ప్రతి ఒక్కరూ వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని వ్యవసాయ శాఖ ఏడి సురేష్ అన్నారు.శుక్రవారంమండలం లోని ఉప్పరపల్లి గ్రామంలో స్వచ్ఛతనం స్వచ్ఛతనం కార్యక్రమంలో భాగంగాబృహత్తం పల్లె ప్రకృతి వనంలో వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ఎంపీడీవో వెంకటరమణతో కలిసి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ఉప్పరపల్లి గ్రామాన్ని దత్తత తీసుకోవడం జరిగిందని తెలిపారు.గ్రామాన్ని అనే విధాల అభివృద్ధి పరుచుట తన సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు..ఈ వన మహోత్సవ కార్యక్రమంలో ఏపిఎం వేణు,ఏపీవో నాగేశ్వరరావు,ఈసీ రాజు,సీసీ గోలి కొమురయ్య,పంచాయతీ కార్యదర్శి సహజ, ఆరోగ్య ఉప కేంద్రం డాక్టర్,గ్రామైక్య సంఘాల అధ్యక్ష కార్యదర్శులు కట్ట రజిత,దాడి భవాని, కొమరమ్మ,అనిత,సునీత,సమత,శ్వేత, గౌతమి, స్వప్న ,వివోఏ మమత, అంగన్వాడి ఆశ కార్యకర్తలు గ్రామస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు



# తెలంగాణ బీసీ ప్రజా సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా వాసం సాంబయ్య



**తరంగాలు /సంగెం:** తెలంగాణ బీసీ ప్రజా సంఘం రాష్ట్ర కార్యదర్శిగా వరంగల్ జిల్లా సంగెం మండలంద లోని కొత్తగూడెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కి వాసం సాంబయ్య ను ఢిల్లీలో రాజ్యసభ సభ్యులు జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య చేతుల మీదుగా వాసం సాంబయ్య కి తెలంగాణ బిసి ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాయిని భరత్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బాధ్యత పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వాసం సాంబయ్య మాట్లాడుతూ బీసీల అభ్యున్నతి కోసం చట్ట సభల్లో బీసీలకు రావాల్సిన హక్కుల కోసం, రిజర్వేషన్ల కోసం శక్తి వంచన లేకుండా పోరాటం చేస్తానని అన్నారు. నా ఎన్నికలకు సహకరించిన బీసీ ప్రజా సంఘం జాతీయ అధ్యక్షులకు మరియు రాష్ట్ర నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

# యువజన కాంగ్రెస్ జెండా ఆవిష్కరించిన

## యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వేముల ఇంద్రదేవ్



**తరంగాలు ప్రతినిది:/నర్సంపేట:** జాతీయ యువజన కాంగ్రెస్ 64వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆశీస్సులతో నర్సంపేట స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ఆవరణలో నర్సంపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తుమ్మలపెల్లి సందీప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యువజన కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించిన నర్సంపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేముల ఇంద్రదేవ్. ఈ సందర్భంగా వేముల ఇంద్రదేవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెడ్తున్న ప్రభుత్య పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత యువజన కాంగ్రెస్ నాయకులదే,అర్హులైన ప్రతీ కుటుంబాలకు ప్రభుత్వ పథకాలు అందేలా యువజన కాంగ్రెస్ నాయకులు కృషి చేయాలని తెలుపారు..ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ జాయింట్ సెక్రెటరీ మోడెం ఎల్లాగౌడ్,నియోజకవర్గ యువజన కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పొదిల్ల నరేష్,నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రూపిక శ్రావణ్ కుమార్,ములుకల మనీష్,నర్సంపేట పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్కె షఫిక్, దుగ్గొండి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నరికే ప్రవీణ్,ఖానాపూర్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాజు, నర్సంపేట మండల యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బొంత రంజిత్, చెన్నారావుపేట మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కందిక ప్రవీణ్, బానోతు రమేష్,కిసరి అజయ్,మైదం రాకేష్, వనపర్తి శోభన్ కుమార్, పల్స ప్రశాంత్,మంద విజయ్,మేడం కుమార్,దేశి సాయిపటేల్,ఫయాజ్, కూస కర్ణాకర్ రెడ్డి, సాయితేజ, కొత్తగట్టు ప్రశాంత్, బొల్లం హరీష్, చెడిపాక వినోద్, %ంఎ% నజీర్, సర్దార్, తదితరులు పాల్గొన్నారు..

# న్యాయవాదులపై పోలీసుల తీరును ఖండిస్తూ డీజీపీ కి ఫిర్యాదు



**తరంగాలు/తొర్రూర్:** జనగామ,సిద్దిపేట,సిరిసిల్ల,సూర్యాపేట, మల్కాజిగిరి,వేములవాడ వంటి వేరువేరు ప్రాంతాలలో న్యాయవాదులపై పోలీసులు ప్రదర్శించిన తీరు,దాడులు మరియు అక్రమ కేసులు వంటి సంఘటనలపై ప్రముఖ న్యాయవాది తొర్రూర్ బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ఆర్కే(ఘనపురం రామకృష్ణ).శుక్రవారం రాష్ట్రంలోని వివిధ బార్ అసోసియేషన్ల ప్రెసిడెంట్లతో రాష్ట్ర డీజీపీ ని కలిసి ఫిర్యాదు చేశారు. ఈ అట్రాసిటీలపై గత కొన్ని రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదులు తమ విధులు బహిష్కరించి నిరసన తెలుపుతూ రాష్ట్ర డీజీపీ ని కలిశారు.భాడింపబడే వారి పక్షాన న్యాయపోరాటం చేసే న్యాయవాదులపై, లా అండ్ ఆర్డరును కాపాడాల్సిన పోలీసులు దాడి చేయడం చట్ట వ్యతిరేకమని, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇలాంటి సంఘటనలు మంచి పరిణామం కాదని పేర్కొంటూ, ఇప్పటివరకు జరిగిన సంఘటనలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకొని, భవిష్యత్తులో పునరావృతం కాకుండా సర్క్యులర్ జారీ చేసి చొరవ చూపాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి,కరీం నగర్,సిరిసిల్ల,నాంపల్లి, వేములవాడ బార్ అసోసియేషన్ల అధ్యక్షులు కొండల్ రెడ్డి, రాజవర్ధన్ రెడ్డి,పి.వి రాజ్ కుమార్,వేను,రవీందర్ రెడ్డి,సుదర్శన్ గౌడ్, జనార్దన్ రెడ్డి,సదానందం తదితరులు పాల్గొని ఈ అట్రాసిటీలు పునరావృతమైతే భవిష్యత్తులో చట్టపరమైన చర్యల కొరకు పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు ..

# ప్రపంచ ఆదివాసి దినోత్సవ సందర్భంగా పలు చోట్ల జెండా ఆవిష్కరణ

**తరంగాలుప్రతినిధి/నూగూరువెంకటాపురం:** :ఆగస్టు 9వ తారీఖున ప్రపంచ ఆదివాసి దినోత్సవం పురస్కరించుకొని పలుచోట్ల ఆదివాసి జెండాను






ఎగరవేశారు చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఆదివాసి ఆటపాటలతో ఆనందంగా జెండాను ఎగరవేసి రహదారిలపై ర్యాలీ నిర్వహించారు ఆదివాసి సంస్కృతి సంప్రదాయాలతో కట్టుబొట్టు నాట్యాలతో ఆకర్షించారు ఈ ఆగస్టు తొమ్మిదో తారీఖున ప్రభుత్వ సెలవు దినముగా ప్రకటించాలని ఆదివాసీలు కోరారు ఆదివాసి సంఘాలన్నీ ఏకమై జరిపిన ఈ పండుగ కనువిందుగా చేశారు



# యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 331వ రోజు అన్నదానం

**తరంగాలు ప్రతినిది:/వరంగల్:** యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ములుగు రోడ్డు , పెద్దమ్మగడ్డ , హనుమకొండ జిల్లాకు చెందిన ఎం.డి యాకూబ్ పుట్టినరోజు సందర్భంగా జుబేదా , అన్ను , ఆశ సహకారంతో స్వయంకృషి మహిళా సొసైటీ వృద్ధాశ్రమం ములుగు రోడ్డు,హనుమకొండ లో ఉన్న వృద్ధులకు 331వ రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో జుబేదా,అన్ను,ఆశ,యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్,వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు),కానిస్టేబుల్ బొట్టు కమలాకర్,కోలా రాజేష్,ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్, అలువల పృథ్వి,ఉప్పరపల్లి రాజ్ కుమార్ , మునిగాల రాంప్రసాద్ , సృజన జ్యోతి ,భావన,బిటుకూరి యాకయ్య ,పాలకుర్తి విష్ణు ,ఎస్.కె ముస్తఫా,లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ ( హైకోర్ట్ అడ్వకేట్ ) ,ఊరటి రవికుమార్,యాద రవి కుమార్, చెలిమల్ల అశోక్ కుమార్,తూనం రాము ,సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్,మోడెం రాజశేఖర్ గౌడ్,నాగవెల్లి కార్తిక్ పాల్గొనడం జరిగింది.



# స్థానిక ఎన్నికల పై సమావేశం

**తరంగలు/అడవిదేవులపల్లి :** అడవిదేవులపల్లి మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ లో పంచాయతీ కార్యదర్శులకు రావోయే స్థానిక ఎన్నికలపై సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎంపీడీవో కరుణాకర్ రావు రాబోయే జి. పి ఎలక్షన్ సంబందించి ఎలక్ట్రోల్స్ (ఓటర్ లిస్ట్) (ఎంపీ ఎలక్షన్ ఓటర్ లిస్ట్ ప్రకారము ) ఏ విధంగా తయారు చేసుకోవాలి.ఎలక్షన్స్ సంబంధించి గ్రామపంచాయతీ కొత్త ఓటర్స్ ఏ విధంగా తయారు చేసుకోవాలి అని దిశా నిర్దేశం చేశారు.వాటి జాగ్రత్తలు మరియు కొన్ని సూచనలు చేశారు.ఇందులో భాగముగా మం.ప్ర. అభివృద్ధి అధికారి పి. కరుణాకర్ రావు , ఎంపీ ఓ మోసిన్ బిన్ అహ్మద్ , ట్రైనర్ ఉమా మహేష్, పంచాయతీ కార్యదర్శులు దుర్గయ్య, సురేష్ శ్రీనివాస్, కృష్ణారెడ్డి ప్రవీణ్ మూర్తి, మండల సిబ్బంది పాల్గొన్నారు.

